క్లుప్తంగా

ధూమ్ ధామ్‌గా బోనాల పండుగ



అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): స్థానిక 60వ డివిజన్ వాంబేకాలనీలోని కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో బోనాల పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కృష్ణానది వరకూ ఘటాన్ని ఊరేగించి నిమజ్జనం చేశారు. స్థానిక నాయకుడు కంచి ధనశేఖర్, అమ్మవారి భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు.

రేపు గురుపౌర్ణమి వేడుకలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): గురుపౌర్ణమి వేడుకలను ఈనెల 10వ తేదీ గురువారం మధురానగర్ ఓంకార క్షేత్రం శ్రీషిర్డీసాయిబాబా మందిరంలో ఘనంగా నిర్వహించటానికి ఏర్పాట్లు పూర్తిచేసినట్లు మందిర గౌరవాధ్యక్షురాలు పిల్లి లక్ష్మీతులసి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవతో మహోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 5.30 గంటలకు కాగడ హారతి, 6 గంటలకు పంచామృత అభిషేకం ప్రత్యేక పూజలు అర్చనలు జరుగుతాయన్నారు. మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ చేస్తామన్నారు.

స్కూల్ సమీపంలోని దుకాణాల్లో తనిఖీలు



పాయకాపురం(విజయవాడరూరల్): నున్న పోలీసులు పాఠశాలలకు సమీపంలో ఉన్న దుకాణాలపై దాడులు నిర్వహించారు. నున్న పోలీసు స్టేషన్ సీఐ పి.కృష్ణమోహన్ తన సిబ్బందితో కండ్రికలో బీవీ సుబ్బారెడ్డి హైస్కూల్ సమీపంలో దుకాణాల్లో విక్రయిస్తున్న పాన్‌పరాగ్, విదేశీ సిగరెట్లు, లాంటి వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఆయా దుకాణాల్లో ఎటువంటి పొగాకు ఉత్పత్తులు విక్రయించడానికి వీలు లేదని సీఐ స్పష్టం చేశారు.

మాదక ద్రవ్యాలతో జీవితం అంధకారం



అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు వాడడం వల్ల జీవితాలు అంధకారమయంగా మారతాయని.. ప్రధానంగా విద్యార్థులు, యువత వీటికి దూరంగా ఉండాలని సింగ్‌నగర్ ఎస్ఐ రామారావు పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ సింగ్‌నగర్‌లో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సెల్‌ఫోన్‌లో వస్తున్న వీడియోలు, సినిమాలు ఇతర ప్రభావాల వల్ల యువత డ్రగ్స్, గంజాయి వంటి చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారన్నారు. మత్తు పదార్థాల వల్ల మన జీవితాలతో పాటు మన కుటుంబ సభ్యుల జీవితాలు అంధకారంగా మారే ప్రమాదం ఉందని, విద్యార్థులు, యువత వీటికి దూరంగా ఉండాలని సూచించారు. ఎంకే బేగ్ హైస్కూల్ ఇన్‌చార్జ్ హెచ్ఎం హుస్సేన్, ఉపాధ్యాయులు, సింగ్‌నగర్ పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశం

మధురానగర్(విజయవాడసెంట్రల్): విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశం బుధవారం అంబాపురం ఎస్ కన్వెన్షన్‌లో సాయంత్రం 4.30 గంటలకు నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ సెంట్రల్ నియోజకవర్గం సమన్వయకర్త మల్లాది విష్ణు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి పాల్గొంటారన్నారు. విస్తృత స్థాయి సమావేశంలో 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ' కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో చోటుచేసుకుంటున్న అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలను స్పష్టంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. త్వరలో ప్రతి వార్డులో 'గడప గడపకూ బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ' కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ప్రజల ఎదుట చంద్రబాబు పాలనలో జరిగిన మోసాలను తెలియజేసే విధంగా ప్రణాళిక రూపొందించామన్నారు. నియోజకవర్గ కార్పొరేటర్లు, జిల్లా, మండల, డివిజన్ స్థాయి నాయకులు, క్లస్టర్ నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు – నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు.



ఎస్ఎన్ పురంలో కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి



సింగ్‌నగర్‌లో అభిమానులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ రుహుల్లా



24వ డివిజన్‌లోని వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, కార్పొరేటర్ అనిత

మదిమదిలో మహా మనీషి

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మహానేత 'రాజ'ముద్ర

- వైఎస్సార్ జయంతి వేడుకల్లో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు
- వాడవాడలా ప్రత్యేక సేవా కార్యక్రమాలతో నివాళులు
- పెద్ద ఎత్తున హాజరైన వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు



కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రులు జోగి రమేష్, వెలంపల్లి, మాజీ ఎమ్మెల్యే మల్లాది, మేయర్ భాగ్యలక్ష్మి, ఇతర వైఎస్సార్ సీపీ నేతలు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రాష్ట్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని వక్తలు కొనియాడారు. విజయవాడ పోలీసు కంట్రోల్ రూం వద్ద వైఎస్సార్ పార్క్‌లోని మహానేత విగ్రహం వద్ద ఆయన 76వ జయంతి వేడుకలు ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రులు వెలంపల్లి శ్రీనివాసరావు, జోగి రమేష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు మహానేత విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేశారు.

ఉత్సవంలా జయంతి..

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ జయంతిని రాష్ట్ర ప్రజలంతా ఉత్సవంలా జరుపుకుంటున్నారన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, పేదలకు ఇళ్లు వంటి పథకాలు ప్రవేశపెట్టి వాటిని దిగ్విజయంగా ముందుకు తీసుకెళ్లారన్నారు. కేవలం ఐదేళ్లు మాత్రమే పాలన సాగించినా.. జీవితాంతం గుర్తుండిపోయే పాలన చేశారని కొనియాడారు. ఫార్టీ ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు ఇది నా పథకం అని చెప్పుకోవడానికి ఏ ఒక్కటీ లేదన్నారు. వైఎస్సార్ ఆశయాలను, ఆలోచనలను ముందుకు తీసుకెళ్లే వ్యక్తి ఒక్క వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. వేడుకల్లో డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, ఏపీ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండి పుణ్యశీల, జమల పూర్ణమ్మ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ ఆసిఫ్, అడపా శేషు, విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ రవిచంద్ర, దొడ్డా అంజిరెడ్డి, తోలేటి శ్రీకాంత్, గుండె సుందర్‌పాల్, కర్నాటి రాంబాబు, బూదాల శ్రీనివాస్, పొలిమెట్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.

పేదల మనిషి వైఎస్సార్..

పాయకాపురం(విజయవాడరూరల్): స్థానిక 63వ డివిజన్ రాజీవ్‌నగర్లో డివిజన్ పార్టీ అధ్యక్షుడు పసుపులేటి కేసు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత వైఎస్ విగ్రహానికి పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి వైఎస్సార్ సీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వీఎంసీ వృద్ధుల ఆశ్రమంలో ఫ్యాను విరాళంగా అందజేసి, అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మల్లాది మాట్లాడుతూ వైఎస్సార్ పేదల మనిషిగా కొనియాడారు.

■ స్థానిక 62వ డివిజన్ మోహనరావు సెంటర్లో వైఎస్ విగ్రహానికి మల్లాది విష్ణు నివాళులర్పించారు. రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు విజయ్, రామిరెడ్డి, సుభానీ పాల్గొన్నారు.

■ స్థానిక 64వ డివిజన్ కార్పొరేటర్ యర్రగొర్ల తిరుపతమ్మ ఆధ్వర్యంలో కండ్రిక మెయిన్ సెంటర్, బాబు జగ్జీవన్‌రామ్ సెంటర్లలో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పాల్గొని వైఎస్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు యర్రగొర్ల శ్రీరాములు, జెల్లిల్ల శివ, కొక్కిలిగడ్డ నాని, కమ్మంపాటి మోజెస్, బత్తుల శేఖర్, రావి చిన్నారి, పరిమి నాగేశ్వరావు, జేబీ నాయుడు, దేవిరెడ్డి సంజీవరెడ్డి పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు వైఎస్సార్..

లబ్బీపేట(విజయవాడతూర్పు): వైఎస్సార్ జయంతి సందర్భంగా 24వ డివిజన్ కార్పొరేటర్ కుక్కల అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి వైఎస్సార్ అని కొనియాడారు. కుక్కల రమేష్, కొమ్ము చంటి, రణదీప్ తదితరులు పాల్గొన్నారు.

గొప్ప దార్శనీకుడు వైఎస్సార్..

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): స్థానిక సింగ్‌నగర్ ఆంధ్రప్రభకాలనీలోని జనహిత సదనంలో జరిగిన వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు, నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కోట్ల మంది నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన దార్శనీకుడు ఆయనని కొనియాడారు.

■ సింగ్‌నగర్ డాబాకొట్లు సెంటర్‌లోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా, 59వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ షాహీనా సుల్తానాలు పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్‌చేశారు.

■ స్థానిక 58వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నందమూరినగర్ సాయిబాబా గుడి సెంటర్‌లో డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ తనయుడు అవుతు భాను ముఖ్యఅతిథిగా విచ్చేసి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు.

■ స్థానిక 57వ డివిజన్ న్యూరాజరాజేశ్వరీపేటలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇసరపు రాజు, ఆదినారాయణ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

■ స్థానిక 60వ డివిజన్ వాంబేకాలనీలో వైఎస్సార్ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. వైఎస్సార్ సీపీ నాయకులు ఎస్‌డీ బాబు, రేపాల కిరణ్, గోపి తదితరులు పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ప్రజల గుండెల్లో చెరగని జ్ఞాపకం..

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): స్థానిక 33వ డివిజన్ కార్పొరేటర్ శర్వాణిమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం సత్యనారాయణపురం, శివాజీకేఫ్ సెంటర్‌లో జరిగిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ నాయకులు దోనేపూడి శ్రీనివాసరావు, చాంద్ శర్మ, సనత్, గోపాలకృష్ణ, మైలవరపు రామకృష్ణ, లంకా బాబు పాల్గొన్నారు.

■ వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గెండె సుందర్‌పాల్ ఆధ్వర్యంలో 32వ డివిజన్, అయోధ్యనగర్‌లోని వైఎస్సార్ విగ్రహం వద్ద, దుర్గయ్య వీధిలో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పాల్గొని రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ నాయకులు జి.శ్యామ్‌బాబు, త్రివేదిరెడ్డి, హనుమంతరెడ్డి, సువర్ణరాజు, అనంత్, ఎలీషా, పుష్పలత, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు నూతన వస్త్రాల బహూకరణ..

మధురానగర్(విజయవాడసెంట్రల్): స్థానిక 29వ డివిజన్ మధురానగర్ పప్పులమిల్లు సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు కంభం కొండలరావు, డి. రామరాజు, బోనం నాగు, జాక్సన్, సుధాకర్, పూర్ణిమ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

■ స్థానిక 27వ డివిజన్ గులాబీతోట, బావాజీపేట తదితర ప్రాంతాలలో కార్పొరేటర్ కొండాయగుంట మల్లీశ్వరి ఆధ్వర్యాన జరిగిన వేడుకల్లో మల్లాది విష్ణు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు కురిటి శివ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

■ స్థానిక 30వ డివిజన్‌లో కార్పొరేటర్ బీహెచ్ఎస్‌వీ జానారెడ్డి జయంతి సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.

స్ఫూర్తి ప్రదాత వైఎస్సార్..

మధురానగర్(విజయవాడసెంట్రల్): స్థానిక 31వ డివిజన్ ముత్యాలంపాడు ప్రభుత్వ ముద్రణాలయం సమీపంలోని డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ రాజశేఖరరెడ్డి రాష్ట్రంలో తన పథకాలతో నూతన ఒరవడి సృష్టించారని కొనియాడారు. అనంతరం భారీ కేక్‌కట్‌చేసి మిఠాయిల పంపిణీ చేశారు. కార్పొరేటర్ శర్వాణీ మూర్తి, బి. జానారెడ్డి నాయకులు టి. మురళీకృష్ణంరాజు, పట్టాభిరామరాజు, బోగాది మురళి, పేరం త్రివేణి రెడ్డి, జయకర్ తదితరులు పాల్గొన్నారు.

బీబీఏలో వైఎస్సార్ జయంతి



కేక్ కట్ చేస్తున్న బీబీఏ అధ్యక్షుడు ఏకే బాషా

విజయవాడలీగల్: బెజవాడ బార్ అసోసియేషన్(బీబీఏ) ప్రాంగణంలో న్యాయవాదులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీబీఏ అధ్యక్షుడు ఏకే బాషా, మాజీ అధ్యక్షుడు చంద్రగిరి విష్ణువర్ధనరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది చలసాని అజయ్‌కుమార్ పాల్గొన్నారు. కేక్ కట్ చేసిన అనంతరం వారు ప్రసంగించారు ఐలా రాష్ట్ర కార్యదర్శి షరీఫ్, బత్తుల వెంకటేశ్వర్లు, మోటుపల్లి విఠల్‌రావు, నిర్మల్ రాజేష్, వలి పాల్గొన్నారు.

పేదల ఆశాజ్యోతి రాజశేఖరరెడ్డి

మధురానగర్(విజయవాడసెంట్రల్): స్థానిక సత్యనారాయణపురం ఫుడ్ జంక్షన్ సమీపంలో మంగళవారం వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యాన జరిగిన వేడుకల్లో వైఎస్సార్ ట్రేడ్‌యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేసిన మహోన్నత నేత రాజశేఖరరెడ్డి అని కొనియాడారు. అనంతరం కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. తొలుత భారీ కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పండ్లు, నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదల శ్రీనివాసరావు, సామంతపూడి చిన్నా, వర్మ, వికాస్, జోనల్ ప్రెసిడెంట్ రాజారెడ్డి, వేదాంతం చైతన్య పాల్గొన్నారు.



వీఎంసీ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు



చీరలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ జానారెడ్డి



ముత్యాలంపాడులోని వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మల్లాది తదితరులు



శివాజీకేఫ్ సెంటర్‌లో వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మల్లాది విష్ణు



ఆంధ్రప్రభ కాలనీలో కేక్ కట్ చేస్తున్న మల్లాది

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

ట్రాఫిక్ డీసీపీ ఏవీఎల్ ప్రసన్నకుమార్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): మైనర్ విద్యార్థులకు వాహనాలు ఇవ్వొద్దని ట్రాఫిక్ ఏసీపీ ఏవీఎల్ ప్రసన్నకుమార్ తల్లిదండ్రులకు సూచించారు. ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో నగరంలోని శారదా కళాశాల ప్రాంగణంలో విద్యార్థుల కోసం 'మైనర్ డ్రైవింగ్ నివారణ–సురక్షిత రోడ్డు దాటే విధానం'పై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు మైనర్ డ్రైవింగ్ వల్ల ఏర్పడే ప్రమాదాలు, చట్టపరమైన బాధ్యతలు, తల్లిదండ్రుల పాత్రపై స్పష్టమైన అవగాహన కల్పించారు. 18ఏళ్లు నిండని వ్యక్తులు వాహనాలను నడపడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేందుకు అనుమతించకూడదని విజ్ఞప్తి చేశారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రసన్నకుమార్

రోడ్డును దాటే ముందు 'స్టాప్–లుక్–గో' విధానం పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. ముఖ్యంగా జీబ్రా లైన్ ఉన్న చోటే రోడ్డును దాటి సురక్షితంగా ప్రయాణించాలన్న సందేశాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కిషోర్ బాబు, సిబ్బంది అజహర్, ప్రవీణ్, కిషోర్, రవి, జైకుమార్ పాల్గొన్నారు.

ముగిసిన బీఎల్‌వోల శిక్షణ

పటమట(విజయవాడతూర్పు): ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నూతన ఓటర్ల జాబితా తయారీలో బూత్ లెవెల్ అధికారుల పాత్ర కీలకమైందని సెంట్రల్ నియోజకవర్గ ఎలక్షన్ డెప్యూటీ తహసీల్దార్ టి.సురేష్ అన్నారు. వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆయన సెంట్రల్ నియోజకవర్గ బీఎల్‌వో (బూత్ లెవల్ అధికారి)లకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 267 మంది బూత్ లెవెల్ అధికారులకు ఫారం–6, 6ఏ, 7, 8 ఓటర్ల జాబితా తయారీ, మార్పులు, చేర్పులు, మరణించిన వారు, వలస వెళ్లిన వారి ఓటర్లను పరిశీలించి తుది సమాచారం ఏ విధంగా అందించాలో వివరించారు. మరణించిన, శాశ్వతంగా చిరునామా మారిన ఓటర్లు, ఎన్ఆర్ఐ, వికలాంగ ఓటర్ల వివరాలను తప్పకుండ సేకరించాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా నవీకరించే సమయంలో వాస్తవిక సమాచారం సేకరించాలని, ఎంక్వయిరీకి వెళ్లే సమయంలో ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని వివరించారు. అనంతరం ఆయన శిక్షణ పత్రాలను అందించారు.



బీఎల్‌వోలకు శిక్షణ ఇస్తున్న డీటీ సురేష్

మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు

పటమట(విజయవాడతూర్పు): నగరంలో ప్రతి రోజు క్రమం తప్పకుండా ఇంటింటి చెత్త సేకరణ చేయాలని వీఎంసీ సీఎంవోహెచ్ డాక్టర్ అర్జునరావు ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. ఆయన వీఎంసీ నూతన బిల్డింగ్‌లో ఉన్న సమావేశ హాలులో పారిశుద్ధ్య నిర్వహణ విధానంపై అధికారులు, సిబ్బందితో మంగళవారం సమీక్షించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇంటింటి చెత్త సేకరణ సమయంలో తడి, పొడి విభజన జరగాలని, ఈ విధానంపై ప్రజారోగ్య శాఖ కార్మికుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడంలో శానిటరీ కార్యదర్శులు, ఇన్‌స్పెక్టర్లు, సూపర్‌వైజర్లు పర్యవేక్షణ చేయాలన్నారు. నగరంలోని గార్బేజి వనరబుల్ పాయింట్లను ప్రతి రోజు శుభ్రపరచాలని, ట్రేడ్ లైసెన్సులు పాతవి కట్టించడం, కొత్తవి చట్ట ప్రకారం లైసెన్సులు మంజూరు చేయడం, పురమిత్ర పీజీఆర్ఎస్ ఫిర్యాదులు సరైన సమయంలో పరిష్కరించాలని చెప్పారు. నగరంలో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించడం, 120 మైక్రాల కన్నా తక్కువ పరిమాణం క్యారీ బ్యాగుల వాడకం నిషేధం, అపరాధ రుసుం వసూలు, కవర్లను సీజ్ చేయడం, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలైనా ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో మూడు సర్కిళ్లలోని అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ బాబు శ్రీనివాస్, డాక్టర్ గోపాల్ నాయక్, శానిటరీ సూపర్‌వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు, సెక్రటరీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఎంవోహెచ్ అర్జునరావు

శాకంబరి అలంకరణలో గంగానమ్మ



పూజలు చేస్తున్న మల్లాది విష్ణు

మధురానగర్(విజయవాడ సెంట్రల్): కోరిన కోరికలు తీర్చే ఎంతో మహిమాన్విత మైన శ్రీగంగానమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ అందాలని.. ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆకాంక్షించారు. స్థానిక రామలింగేశ్వరపేట శ్రీ గంగానమ్మ దేవాలయంలో ఆషాఢ మాసం సందర్భంగా అమ్మవారిని శాకంబరిగా అలంకరించి పూజలు చేశారు.

శాకంబరి ఉత్సవాలకు ముస్తాబు..

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): ఆషాఢ పౌర్ణమి సందర్భంగా సత్యనారాయణపురంలోని శ్రీకాశీవిశ్వేశ్వరసామి వారి దేవాలయంలో కొలువైయున్న శ్రీ కాశీ అన్నపూర్ణమ్మవారిని గురువారం శాకంబరీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ గంగాధరరావు తెలిపారు. ఉదయం 6.30 గంటలకు అమ్మవారిని వివిధ రకాలైన కూరగాయలు, పండ్లతో ప్రత్యేకంగా అలంకరించిన అనంతరం సహస్ర నామార్చన, ఛండీహోమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.